www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 5 ఫిబ్రవరి 2023
5
అన్నమయ్య

జిల్లాలో సహకార బోధనకు శ్రీకారం : డిఇఒ

ప్రజాశక్తి- రాయచోటి

విద్యార్థులకు మెరుగైన బోధన అందించడానికి సహకార బోధనా పద్ధతి చక్కగా దోహదపడుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి అన్నారు. సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సహకార బోధన పద్ధతిని ఆయన ప్రారంభించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , మోడల్ స్కూల్ ఉపాధ్యాయులను సమావేశపరచి సహకార బోధన పద్ధతితో మెరుగైన బోధన చేయాలని సూచించారు. ఈ విధానంలో ఒక ఉపాధ్యాయుడు తాను చక్కగా బోధించగలిగే అంశాలను వివిధ పాఠశాలలో బోధిస్తారని చెప్పారు. ఈ విధానాన్ని ఉపాధ్యాయులంతా అమలు పరచగలిగితే విద్యార్థులకు గరిష్ఠ ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఉపాధ్యాయులు కూడా బోధనా మెలకువలను తెలుసుకోవచ్చు అన్నారు. ఈ బోధన విధానం సంబేపల్లిలో విజయవంతమైన తర్వాత జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలో అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దిలీప్ కుమార్, ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు రెడ్డయ్యరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, ఎంఆర్‌సి సిబ్బంది కిరణ్ కుమార్ రెడ్డి, రెడ్డన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేరుకే.. ఎఫ్ఆర్ఎస్!

- ఇష్టారాజ్యంగా జిజిహెచ్‌లో అటెండెన్స్
- గైర్హాజరీని క్యాజువల్ లీవులుగా మార్చుకునే కుమ్మక్కు
- నిద్రావస్థలో జిజిహెచ్ మెడికల్ కళాశాల యంత్రాంగం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా సర్వజన ఆస్పత్రి ఆవరణలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో 'ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్)' పేరుకే పరిమితమైంది. జిల్లాలోనే ప్రభుత్వ ప్రధాన వైద్య కళాశాలగా గుర్తింపు కలిగి ఉంది. సుమారు 200 మంది ప్రొఫెసర్లు, వైద్యులు, సుమారు 20 మంది అడ్మినిస్ట్రేషన్ ఉద్యోగులు, సుమారు 120 మంది ఫోర్త్ క్లాస్ ఎంప్లాయీస్ ఉద్యోగులు ఉన్నట్లు అంచనా. వీరిలో అడ్మినిస్ట్రేషన్ ఉద్యోగులు తమ విధులకు సమయపాలన పాటించకపోవడం, గైర్హాజరీని క్యాజువల్ లీవులుగా మార్చుకునేందుకు ఉన్నతాధికారులతో కుమ్మక్కు కావడం వంటి ఘటనలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వెలువడుతున్నాయి. ఇటువంటి ప్రభుత్వ ప్రధాన మెడికల్ కళాశాలలో 20 శాతం మందికి పైగా ఉద్యోగులు గైర్హాజరు కావడం, మధ్యాహ్నం 11.46 గంటల నుంచి 12.30 గంటలకు సైతం



ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ వేస్తున్నారు. జనవరి నెలలో కొంత మంది ఉద్యోగులు వరుసగా సుమారు 10 రోజులకుపైగా గైర్హాజరీగా నమోదు కావడం గమనార్హం. ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ అమలు ఉద్దేశంతో అధికారులు బాధ్యతను గుర్తు [illegible] విషయం తెలిసిందే. రిమ్స్ మెడికల్ కళాశాలలో ప్రభుత్వ ఆశయం నీరుగారిపోతోంది. మెడికల్ కళాశాల ఉన్నతాధికారులు, గైర్హాజరీలతో కుమ్మక్కు కావడమే కారణమనే వాదన వినిపిస్తోంది. కొంతకాలంగా అనంతపురం జిల్లా నుంచి వచ్చే ఓ సూపరింటెండెంట్ శనివారం మధ్యాహ్నం 11.46 గంటలకు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గది దగ్గర ఉన్న ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టమ్‌లో అటెండెన్స్ వేయడం విస్మయాన్ని కలిగించింది. ప్రతిరోజూ అటెండెన్స్ వేస్తున్నట్లు సమాచారం. మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, అడ్మినిస్ట్రేషన్ ఉన్నతాధికారులు ప్రేక్షక పాత్ర వెనుక కుమ్మక్కు ఉందనే వాదన వినిపిస్తోంది. దీనిపై మెడికల్ కళాశాలకు చెందిన అధికారులతో ఆరా తీయగా ఆబ్సెంట్లను క్యాజువల్ లీవులుగా తీసుకునే అవకాశం ఉందనే వాదన చేయడం గమనార్హం.

లోపాలను సరిదిద్దుతా

ఎఫ్ఆర్ఎస్ పకడ్బందీగా అమలు చేస్తాం. ఎఫ్ఆర్ఎస్ అమలు నిమిత్తం ముగ్గురు అధికారులను కేటాయించాం. వారి పర్య వేక్షణలో ఎఫ్ఆర్ఎస్ నమోదవుతోంది. ఏమైనా లోపాలు ఉంటే సరిదిద్దు కుంటామని పేర్కొనడం గమనార్హం.

- డాక్టర్ సురేఖ, జిజిహెచ్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, కడప.

పాడి రైతులకు విరివిగా రుణాలు

సమీక్షా సమావేశంలో కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి-రాయచోటి

పాడి రైతులకు విరివిగా రుణాలు ఇప్పించాలనీ, జిల్లాలో అమూల్‌కు పాల సేకరణ 70 శాతం పక్కాగా జరగాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో తహశీల్దారులు, ఎంపిడిఒలు, జగనన్న పాలవెల్లువ ఆర్‌బిసిలు, మెంటార్స్‌తో జగనన్న పాల వెల్లువ కార్యక్రమం, అమూల్‌కు పాలసేకరణపై జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 12,871 మంది రిజిస్టర్ అయిన పాడి రైతులు ఉన్నారన్నారు. వీరిలో 70 శాతం పాడి రైతులు జగనన్న పాలవెల్లువ అమూల్ కేంద్రాలకు పాలు పోసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వ ప్రోత్సాహకాల గురించి పాడి రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. పాల సేకరణ కొరకు అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, డ్వాక్రా మహిళలు, ప్రజా ప్రతినిధుల సహకారంతో జగనన్న పాలవెల్లువ ప్రాముఖ్యతను పాడి రైతులకు తెలియజేసి అమూల్‌కు పాలు పోసే విధంగా వారిని ప్రోత్సహించాలన్నారు. జిల్లాలోని ప్రతి పాడి రైతుకు డిసిసి బ్యాంకు ద్వారా రూ.30 నుంచి రూ.50 వేల వరకు రుణం ఇప్పించే ఏర్పాటు చేయాలన్నారు. రూ.30 వేలు రుణం తీసుకుని తిరిగి సక్రమంగా చెల్లించిన వారికి గేదెలు కొనుగోలు చేసుకునేందుకు తక్కువ వడ్డీతో రూ.1.60 లక్షల రుణం ఇస్తామని పాడి రైతుకు తెలియజేయాలన్నారు. పాడి పశువులు ఆరోగ్యంగా ఉండి ఎక్కువ పాలు ఇచ్చేందుకు నాణ్యమైన దాణా, మినరల్ మిక్సర్, కాల్షియం మొదలైన ఇన్పుట్స్ పాడి రైతులకు ఇస్తామని తెలపాలన్నారు. ప్రస్తుతం అమూల్‌కు పాలు పోసే వారికి లీటర్‌కు రూ.35 నుంచి రూ.40 వరకు డబ్బులు ఇస్తున్నామన్నారు. ఈ నెల 11వ తేదీ నుంచి పాల ధర పెంచుతామని పాడి రైతులకు తెలపాలన్నారు. ప్రభుత్వం పాడి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని జగనన్న పాలవెల్లువ అమూల్ వచ్చిన తర్వాత పాలు పోసే పాడి రైతులకు పాల రేటు పెంచారని తెలిపారు. జిల్లాలోని పాడి రైతులందరూ

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

అమూల్‌కు పాలు పోసి ప్రభుత్వ ప్రోత్సాహకాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. అమూల్‌కు పాల సేకరణ విరివిగా జరిగేందుకు తహశీల్దారులు, ఎంపిడిఒలు, స్థానిక పశువైద్యాధికారి సమన్వయంతో అమూల్‌కు పాలు పోయడం వల్ల పొందే లబ్ధి వివరాలు పాడి రైతులకు కూలం కుశంగా వివరించాలన్నారు. ప్రభుత్వం పశువులకు ఇచ్చే నాణ్యమైన దాణా, పరిశుభ్రమైన పాల ఉత్పత్తికి పశు వైద్యాధికారులు పలు సూచనలు ఇస్తామని వారికి తెలియజేయాలన్నారు. ప్రతి పాల సేకరణ కేంద్రంలో ఒక నోడల్ అధికారిని నియమించి గ్రామ వాలంటీర్ సహకారంతో ఎక్కువ మంది పాడి రైతులు అమూల్‌కు పాలు పోసే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. జగనన్న పాల వెల్లువ కార్యక్రమానికి సంబంధించి అమూల్‌కు పాల సేకరణను సంబంధిత అధికారులు సీరియస్‌గా తీసుకొని జిల్లాలో70 శాతం పైచిలుకు పాల సేకరణ లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో రాయచోటి ఆర్‌డిఒ రంగస్వామి, పశుసంవర్ధక శాఖ జెడి గుణశేఖర్‌పిళ్లై, కడప జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఒ రమణారెడ్డి, డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ముఖ ఆధారిత హాజరు తప్పనిసరి : కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

పజాశక్తి-రాయచోటి

జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది తప్పనిసరిగా ముఖ ఆధారిత హాజరు వేయాలని కలెక్టర్ గిరీష్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వైద్య శాఖ అధికారులతో ముఖ ఆదారిత హాజరు, హైరిస్క్ ప్రెగ్నెన్సీ బర్త్ ప్లానింగ్, 10-19 ఏళ్ల బాల బాలికలకు వైద్య పరీక్షలు, అనీమియా, ఫ్యామిలీ ఫిజీషియన్ అమలు, తదితర పలు అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే బాధితులకు బాధ్య తగా వైద్య సేవలు అందించి, రోగులకు భరోసా కల్పించాలన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది విధిగా సమయానికి విధులకు హాజరు కావాలని ఆదేశించారు. ఎన్‌సిడిసిడి సర్వే హెల్త్ కార్డు ఐడి క్రియేట్ పక్కాగా చేసేలా చర్యలు తీసుకో వాలన్నారు. ఎఎన్‌ఎంలు క్రమం తప్పకుండా బిపి, మధుమేహం, హిమో గ్లోబిన్‌ను పరీక్షించుట (చిన్నపిల్లలకు), తదితర పరీక్షలు క్రమం తప్పకుండా చేయాలన్నారు. హైరిస్క్ గర్భిణులపై ప్రత్యేక దృష్టి పెట్టి పక్కా ప్రణాళికతో డెలివరీ డేట్‌కు ముందే ఆసు పత్రికి తరలించాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే మాత్రం చర్యలు తప్పవన్నారు. హైరిస్క్ ప్రెగ్నెన్సీలను గుర్తించడంలో నిర్లక్ష్యం చేయొద్దన్నారు. హైరిస్క్ కాకుండా మెటర్నల్ డెత్ జరిగితే ఎఎన్‌ఎం, మెడికల్ ఆఫీసర్‌పై చర్యలు తప్పవన్నారు. హైరిస్క్ ప్రెగ్నెన్సీ పేషెంట్‌ల ట్రాన్స్‌పోర్ట్ మీద ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో 192 మంది హై రిస్క్ ప్రెగ్నెన్సీలు ఉన్నారని, నాలుగు వారాలు ముందుగానే బర్త్ ప్లానింగ్ చేయించాలన్నారు. నెలాఖరికి అనీమియా టెస్టింగ్ 100 శాతం జరగాలన్నారు. హిమోగ్లోబిన్ టెస్ట్ జాగ్రత్తగా చేయాలని, రాంగ్ డేటా నమోదు చేస్తే మాత్రం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, గురుకులాల్లో వైద్య అధికారులు విజిట్ చేసి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయాలన్నారు. ప్రధానంగా వసతి గృహాల్లో విద్యాభ్యాసం చేసే 10 నుంచి 19 ఏళ్ల బాలికలకు స్క్రీనింగ్ టెస్ట్ చేయాలన్నారు. సిడిపిఒ, సూపర్వైజర్లు, మెడికల్ ఆఫీసర్, ఎంఈఓలు తమ పరిధిలో ఉన్న హాస్టల్స్‌ను విజిట్ చేయాలన్నారు. జిల్లాలో ఫ్యామిలీ ఫిజీషియన్ పక్కాగా అమలు కావడంతోపాటు ఒపి సంఖ్య మరింత పెంచాలన్నారు. 104, 108 అంబులెన్స్ రెస్పాన్స్ టైం తగ్గేలా మెడికల్ ఆఫీసర్లు చర్యలు తీసుకోవాలన్నారు. 104, 108 అంబులెన్స్ సేవలపై పర్యవేక్షించాలని మెడికల్ ఆఫీసర్లను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో వైద్య సిబ్బంది ముఖ ఆధారిత హాజరు 90 శాతం వేశారన్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించి ముఖా ఆధారిత హాజరును పెంచాలన్నారు. సమీక్షలో డిఎంహెచ్ఒ డాక్టర్ కొండయ్య, డిప్యూటీ డిఎంహెచ్ఒలు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

గల్ఫ్ బాధితులకు న్యాయం చేస్తాం

- ఏజెంట్ల సమావేశంలో ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు

గల్ఫ్ ఏజెంట్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

అమాయక ప్రజల్ని డబ్బు ఆశ చూపించి గల్ఫ్ దేశాలలో ఇబ్బంది పెట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు అన్నారు. శనివారం పోలీస్ కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న గల్ఫ్ ఏజెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నలుమూలాల నుండి జీవనోపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళుతున్నారని పేర్కొన్నారు. అక్కడ వివిధ కారణాలతో ఇబ్బంది పడడం తరచూ జరుగుతోందని చెప్పారు. అక్కడ ఇబ్బంది పడ్డ వాళ్లు క్షేమంగా ఇంటికి చేరే విధంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనేదానిపై సమావేశం నిర్వహించామని తెలిపారు. గల్ఫ్ బాధితుల కష్టాలపై ఏజెంట్లతో ముఖాముఖి నిర్వహించారు. గల్ఫ్ బాధితులు ఎదుర్కొన్న కష్టాలను ఏజెంట్ల ఎదుట మాట్లాడించారు. వాటి పరిష్కారం ప్రణాళికలు తయారు చేస్తామన్నారు. జిల్లా కేంద్రమైన రాయచోటి రికగ్నైజ్ ఐడెంటిటి కలిగిన ఏజెంట్లు కేవలం ముగ్గురే వున్నట్లు గుర్తించామని తెలిపారు. 300 మంది దళారులు ఉన్నట్లు వీసాతో పాటు రూ.లక్షలు పంపించే సేట్‌లు ఆకామాలు కొట్టించండంలో పూర్తి భాద్యత తమదే అంటూ ఏజెంట్లు చెబుతున్నారని పేర్కొన్నారు. సేట్‌ల దగ్గర పనులు చేయలేక మా వారిని వెనక్కి పిలిపించండి అంటూ ఒత్తిడి తేస్తారని, వాటికి పిసిసి, పాస్‌పోర్టు, మెడికల్, ఎయిర్ టికెట్ ఖర్చులు సెట్ ఇచ్చిన డబ్బులు ఉపయోగిస్తామని ఎన్‌ఆర్‌ఐ ఏజెంట్లు ఎస్‌పికి వివరించారు. వాపసు వస్తామంటే గల్ఫ్ సెట్ ఇచ్చిన డబ్బులు వాపసు అడుగుతారని, తామేదో తప్పు చేసినట్లు తమపై పోలీసులకు ఫిర్యాదు చేస్తారని వాపోయారు. గల్ఫ్ దేశాలలో ఇబ్బంది పడ్డ బాధితులతో ఏజెంట్స్ ఎదురుగా మాట్లాడించారు. రానున్న రోజుల్లో ప్రజల్లో అవగాహన కల్పించి పూర్తిస్థాయిలో బయటి దేశాలలో ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో డిఎస్‌పి శ్రీనివాస్‌రావు, ఎస్‌బి సిఐ సత్యనారాయణ, ఎస్‌ఐ మొహమ్మద్ రఫీ, సిబ్బంది, గల్ఫ్ ఏజెంట్లు పాల్గొన్నారు.

గంగమ్మ జాతరకు భారీ బందోబస్తు : సిఐ

ప్రజాశక్తి- మదనపల్లె అర్బన్

ఉమ్మడి చిత్తూరు జిల్లా సిటిఎంలోని నల్లవీర గంగమ్మ జాతరకు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రూరల్ సిఐ సత్యనారాయణ చెప్పారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 7, 8వ తేదీల్లో జరిగే జాతరకు ఇద్దరు డిఎస్‌పిలు, నలుగురు సిఐలు, 10 మంది ఎస్‌ఐలు, 25 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, 149 మంది కానిస్టేబుళ్లు, 10 మంది మహిళా పోలీసులు, 30 మంది హోంగార్డులు, ఇద్దరు స్పెషల్‌పార్టీ సిబ్బందితో కలిపి మొత్తం 250 మందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. జాతరలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు, గొడవలు, ఇతర సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. మద్యం సేవించి గొడవలకు పాల్పడితే అరెస్టు చేస్తామని హెచ్చరించారు. చాందినీబండ్ల వద్ద రికార్డింగ్ డ్యాన్సులు, అశ్లీల నృత్యాలను పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. సిటిఎం గ్రామ నడిబొడ్డున రైల్వేట్రాక్ ఉండడంతో బాందినీబండ్లు కట్టే నిర్వాహకులు 13 అడుగుల ఎత్తు ఉండేలా బండి కట్టాలని సూచించారు. బండ్ల వద్ద చిన్నపాటి గొడవ జరిగినా నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. జాతరలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. గొడవలకు పాల్పడి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే అరెస్టు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. సిటిఎం చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు ఎలాంటి గొడవలేకుండా జాతరను జరుపుకోవాలని పేర్కొన్నారు. ఎక్కడైనా గొడవలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. సమావేశంలో ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

'ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి సాధించాలి'

ప్రజాశక్తి-రాయచోటి

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా నారాయణరెడ్డిపల్లి జగనన్న కాలనీ లేఔట్‌లో వచ్చే వారంలోగా ఇళ్ల నిర్మాణంలో పురోగతి కనిపించాలని అధికారులను కలెక్టర్ గిరీష్ ఆదేశించారు. శనివారం రాయచోటి అర్బన్ పరిధిలోని నారాయణరెడ్డిపల్లి జగనన్న కాలనీ లేఅవుట్‌లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు. ముందుగా కాలనీ లేఔట్‌లో ఎన్ని బస్తాల సిమెంట్ నిల్వ ఉంది, ఇంటికి కావాల్సిన ఇతర సామగ్రి వంటి వివరాలను కలెక్టర్ హౌసింగ్ పీడీని అడిగి తెలుసుకున్నారు. కాలనీ లేఔట్‌లో 6420 ఇళ్ల నిర్మాణంలో బిబిఎల్ దశలో 1822 ఇళ్లు, బిఎల్ 3185, ఆర్‌ఎల్ 281, ఆర్‌సి 232, ఇంకా మిగిలిన దశలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో నీళ్లు రావటం లేదని లబ్ధిదారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఇళ్ల నిర్మాణానికి నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఆర్‌ఎల్ స్టేజిలో ఉన్న ఇండ్లన్నీ త్వరగా పూర్తి చేయాలన్నారు. సెంట్రింగ్ చేసే మేస్త్రీలకు రూ.5 లక్షల నుంచి రూ.పది లక్షల వరకు రుణం ఇప్పించాలని ఎల్‌డిఎంను కలెక్టర్ ఫోన్లో ఆదేశించారు. జగనన్న కాలనీ లే అవుట్‌లో పాఠశాల, ఆస్పత్రి ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాంబాబు, హౌసింగ్ పీడీ శివయ్య, ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సమానమే

కడప అర్బన్: ప్రతి విద్యార్థి గెలుపోటములను సమానంగా స్వీకరించి ధైర్యంతో ముందుకు వెళ్లాలని హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త రాజేష్ జువ్వ అన్నారు. శనివారం ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ క్రీడ వార్షికోత్సవ ముగింపు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. శారీరక దారుఢ్యం ఉన్నప్పుడే విద్యార్థి ధైర్యంగా ముందుకు వెళ్ళగలరని అన్నారు. డైరెక్టర్ వివేకానంద రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పరచుకుని లక్ష సాధనకు కృషి చేయాలని కోరారు. అనంతరం సుమారు 679మంది విద్యార్థులకు వివిధ క్రీడల్లో బహుమతి ప్రదానం చేశారు. రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, క్రీడల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డీన్ శివకుమార్, సంధ్యారెడ్డి, పి ఈ టి జయచంద్ర, లక్ష్మయ్య, నాగార్జున, ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

జగన్‌రెడ్డికి నిద్ర పట్టడం లేదు : టిడిపి

రాయచోటి: లోకేష్ యువగళం పాదయాత్రతో సిఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి నిద్ర పట్టడం లేదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాష పేర్కొన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నారా లోకేష్ ఒక కార్యకర్త నిబద్ధతని గుర్తించి గౌరవించడం అభినందనీయమని చెప్పారు. దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీయే ప్రాణంగా అంటిపెట్టుకుని ఉన్న పసుపు సైనికులకు పలమనేరు పట్టణం చరణ్ ధాబా సెంటర్లో జరిగిన కార్యక్రమంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పాదాభివందనం చేసిన అరుదైన అపురూప సన్నివేశం టిడిపి కేడర్‌కి కన్నులపండువగా కనిపించిందిన్ననరు. పసుపు జెండా దించకుండా పనిచేస్తున్న టిడిపి సీనియర్ కార్యకర్తలకు నారా లోకేష్ పాదాభివందనం చేశారన్నారు. విదేశాల్లో చదువుకున్న యువకుడైన లోకేష్ పెద్దలని గౌరవించడంలో తన సంస్కారాన్ని చాటారని అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి సభ్యులు నర్సారెడ్డి, మండల రూరల్ అధ్యక్షులు మురికి నాటి వెంకటసుబ్బారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఖాదరవల్లి, సంబేపల్లి మండల అధ్యక్షులు రెడ్డయయాదవ్, రాజంపేట పార్లమెంటరీ కార్యదర్శి సుబ్బరాజు యాదవ్, ఐటిడిపి రాజంపేట పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి అత్తర్ జావీద్, టిడిపి సీనియర్ నాయకులు రాజు, రాజంపేట పార్లమెంటరీ కార్యదర్శి బాబురెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఖాదర్ బాషా

జాతీయ స్థాయిలో అన్నమాచార్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఎన్‌పిటిఇఎల్ జాతీయ స్థాయి పరీక్షలలో అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపి 37వ స్థానాన్ని, ఎఎ ర్యాంకును సొంతం చేసుకున్నారని కళాశాల వ్యవస్థాపకులు చొప్పా గంగిరెడ్డి పేర్కొన్నారు. ఇటీవల జరిగిన స్వయం నేషనల్ ప్రోగ్రామ్ ఆన్ టెక్నికల్ ఎన్‌హ్యాన్స్ అండ్ లర్నింగ్ (ఎన్‌పిటిఇఎల్) పరీక్షలో జాతీయ స్థాయిలో ఉన్న ఐఐటి, ఎన్‌ఐటి యూనివర్సిటీలతో పోటీపడి 37వ స్థానం సొంతం చేసుకోవడంతో పాటు ఎఎ ర్యాంక్ రావడంతో ఇటీవల ఐఐటి చెన్నైలో జరిగిన సౌత్ ఇండియా స్పోక్ సమావేశంలో కళాశాల ఎస్‌పిఒసి ఎన్.కిషోర్ కుమార్ అవార్డును స్వీకరించారని పేర్కన్నారు. కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ చొప్పా గంగిరెడ్డి, కళాశాల చైర్మన్ డాక్టర్ సి.రామచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ఎం.వి.నారాయణ, కళాశాల డీన్లు, వివిధ విభాగాల హెచ్ఒడిలు, అధ్యాపకులు కిషోర్ కుమార్‌కు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు.

అవార్డు అందుకుంటున్న కిషోర్ కుమార్

రాజీమార్గమే రాచమార్గం / జూనియర్ సివిల్ జడ్జి సంధ్యారాణి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజీమార్గమే రాచమార్గమని జూనియర్ సివిల్ జడ్జి ఎం.సంధ్యారాణి అన్నారు. శనివారం మండల పరిధిలోని కూచివారిపల్లిలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ అయిన సివిల్, క్రిమినల్ కేసులు పరిష్కరించుకుని ప్రశాంతంగా జీవించాలని ప్రజలకు సూచించారు. న్యాయవాదిని నియమించుకునే ఆర్థిక స్తోమతలేని పేదవారికి ప్రభుత్వమే న్యాయవాదిని ఏర్పాటు చేస్తుందని తెలియజేశారు. న్యాయవాది శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రొనోట్ కాల వ్యవధి మూడు సంవత్సరాలని, డబ్బులు తీసుకుని ఎవరైనా గడువు లోపల చెల్లించని పక్షంలో కోర్టులో ఫైల్ చేసుకుని తిరిగి డబ్బులు పొందవచ్చునని తెలిపారు. సంబంధం లేని వ్యక్తులు మన ఖాతా నుంచి డబ్బులు దొంగిలించినప్పుడు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాలని పేర్కొన్నారు. న్యాయవాది వి.నాగేశ్వర చౌదరి మాట్లాడుతూ భారత రాజ్యాంగం పౌరులకు అనేక హక్కులు, బాధ్యతలు కల్పించిందన్నారు. ఎవరైనా మన హక్కులకు భంగం కలిగించినప్పుడు కోర్టు ద్వారా న్యాయం పొందవచ్చునని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, కోర్టు సిబ్బంది మధుసూదన్, శ్రీనివాసులు, ప్రజలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి సంధ్యారాణి

నిరాశాజనకం

ప్రజాదృష్టి

కేంద్ర బడ్జెట్ తీవ్రనిరాశను కలిగించింది. రాష్ట్ర విభజన సం దర్భంగా ఇచ్చిన హామీలను పదేళ్లలోపు నెరవేర్చుతామన్న వాగ్దానాన్ని నిలు వునా పాతరేసింది. తెలుగుజాతిని రెండుగా విభజించి తొమ్మిదేళ్లు గడిచి పోయింది. తొమ్మిదేళ్లలో కడప ఉక్కు పరిశ్రమ హామీ మొదలుకుని వెనుకబడిన ప్రాంతాలకు నిధుల కేటాయింపు, కడప-బెంగళూరు, కడప- విజయవాడ, ప్రొద్దుటూరు-కంభం, భాకరాపేట-ఉదయగిరి, ఓబులవారిపల్లి-కృష్ణపట్నం రైల్వేలైన్ల అభివృద్ధి పనుల్లో ఏ ఒక్కటినీ పట్టించుకోకపోవడం విస్మరించడం ఆందోళన కలిగిస్తోంది. ఏ రాష్ట్రంలో ఎన్నికలు ఉంటే ఆ రాష్ట్రానికి కేటాయింపులు చేయడం పరిపాటిగా మారింది. పొరుగు రాష్ట్రమైన కర్నాటకలో సమీపంలో ఎన్నికలు ఉన్న నేపథ్యంలో కరువు ప్రాంతం పేరుతో రూ.5,300 కోట్లు కేటా యించడం ఏవిలువకు ప్రస్థానమో చెప్పాల్సి ఉంది. ఇదేతరహాలో మిగిలిన ఎనిమిది రాష్ట్రాల్లో ఎన్నికలు రానున్న నేపథ్యంలో వాటికి ప్రాధాన్యత ఇవ్వడం ఎంత వరకు సమంజసమో ఆలో చించాలి. కేంద్ర ప్రభుత్వానికి బడ్జెట్‌లో పారదర్శకత, నిబద్ధత లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. జిల్లాకు సంబంధించి కడప-బెంగళూరు రైల్వేలైన్ 13 కిలోమీటర్ల పూర్తి చేసిన సంగ తినీ విస్మరించింది. 2022-23 బడ్జెట్‌లో రూ.249 కోట్లు కేటాయించింది. ఈ ఏడాది మొండిచేయిని చూపించడం ఆందోళన కలిగిస్తోంది. కడప-బెంగళూరు రైల్వేలైన్ మార్పు విషయమై రాష్ట్ర ప్రభుత్వ లేఖ పేరుతో కోల్డ్ స్టోరేజీకి చేర్చడం పట్ల సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది.గత కేంద్ర బడ్జెట్లలో జిల్లాకు ఇంతటి తీవ్రస్థాయిలో నిర్లక్ష్యానికి గురైన బడ్జెట్ లేదనే విమర్శవినిపిస్తోంది. ఇటువంటి తీవ్ర వివక్ష పరిస్థితుల నేపథ్యంలో ఉక్కు సాధన సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో కేంద్ర బడ్జెట్ ప్రతులను తగులబెట్టడం, నిరసన ప్రదర్శనలు చేయడం గమ నార్హం. వ్యవసాయానికి, ఉపాధి హామీ, విద్య, వైద్య రంగాల కేటాయింపుల్లో సుమారు 33 శాతానికిపైగా కేటాయింపులు తెగ్గోయడం తీవ్ర విమర్శలకు ఆస్కారాన్ని కలిగించింది. ఏటా ఉపాధి హామీ పథకానికి కేటాయింపులను తగ్గించడం, అదేసమయంలో కార్పొరేట్లకు రైటాఫ్ పేరుతో సుమారు రూ.ఐదు లక్షల కోట్లను ప్రోత్సాహకాల పేరుతో రద్దు చేయడం వంటి వివక్షా పూరిత ద్వంద్వ విధానాల పట్ల చైతన్యవంతం కావాలి. ఎక్కడికి అక్కడ కేంద్ర పాల కుల వివక్షా పూరిత విధానాలను నిలదీసి దారికి తెచ్చుకోవాలి. లేకపోతే ఎప్పటికీ మోసపోతూనే ఉంటామని గమనించాలి. దేశం లోనే రాయలసీమ ప్రాంతం అత్యంత వెనుకబడిన ప్రాంతమని అధ్యయనాలు చెబుతూనే ఉన్నాయి. ఇటువంటి వెనుకబడిన ప్రాం తాలకు బడ్జెట్లలో గణనీయంగా కేటా యింపులు చేయాల్సి ఉంది. కానీ అందుకు విరుద్ధంగా వెనుకబడిన ప్రాంతాల పురోభివృద్ధికి ఇటువంటి తిరోగమన రీతిలో బడ్జెట్ కేటాయింపులు చేయడం మరింత తిరోగమనానికి గురిచేస్తాయని చెప్పవచ్చు. రాయలసీమ వాసులు అప్రమత్తం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందనడంలో సందేహం లేదు.

- ప్రజాశక్తి- కడప ప్రతినిధి

సంతకాల సేకరణలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి

నందలూరు రైల్వేకు పూర్వవైభవం రావాలి

ప్రజాశక్తి-నందలూరు

రైల్వే పరంగా నందలూరుకు తిరిగి పూర్వ వైభవం రావాలని, అందుకు ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని మాజీ జెడ్పిటిసి సభ్యులు యల్లటూరు శివరామరాజు, టిడిపి బిసి సెల్ రాష్ట్రకార్యదర్శి, మాజీ సర్పంచ్ సిద్దవటం శివప్రసాద్‌లు అన్నారు. శనివారం పాటూరు పంచాయతీ ఎగువతమ్మయ్యపల్లె గ్రామం రామాలయం వద్ద నందలూరులో రైల్వే నిలుపుదల కోసం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రైల్వే అంటే నందలూరు అన్న విధంగా ఉండేదని, నేడు కనీసం ప్యాసింజర్ రైలు కూడా నిలుపుదల లేకపోవడం చాలా దౌర్భాగ్యం అన్నారు. రైల్వే నిలుపుదలతో పాటు వందల ఎకరాల రైల్వే భూముల్లో ప్రత్యామ్నాయ పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐకెఎస్ నాయకులు పోతురాజు మస్తానయ్య, అభిషేక్, గుండు జనార్ధన్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

రూ.81 వేలకు ఆటో వేలం

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

స్థానిక పోలీస్ స్టేషన్ లోని ఒక ఆటోను జిఎస్‌టితో కలిపి రూ.81 వేలకు వేలం వేసినట్లు స్థానిక ఎస్ఐ ఫాతిమా తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు నాటు సారా రవాణా కేసులో పట్టుబడిన ఒక ఆటో ఎపి03 టిఇ 1495 ను ఎస్‌పి ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో బహిరంగ వేలం పాటను నిర్వహించినట్లు తెలిపారు. వేలంపాటలో ఐదు మంది వేలంపాట దారులు పాల్గొనగా, తవళం చెందిన సయ్యద్ మస్తాన్ ఆటోను రూ.68,800లకు దక్కించుకున్నారని తెలిపారు. ఇందుకు అదనంగా జిఎస్‌టితో కలిపి రూ.81 వేలకు ఆటోను సొంతం చేసుకున్నారని చెప్పారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేష్, చక్రవర్తి, మహమ్మద్, కానిస్టేబుల్ రెడ్డిశేఖర, రమణ, సుధాకర, సంతోష్, వేలంపాటదారులు పాల్గొన్నారు.

రేపు నిమ్మనపల్లి మండల సమావేశం

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 6న సోమవారం ఎంపిపి డి.నరసింహులు అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ లీలామాధవి తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నవాజ్ బాషా హాజరవుతున్నట్లు తెలిపారు. మండల సమావేశాన్ని మండల పరిషత్ సమావేశ భవనంలో మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు తప్పని సరిగా హాజరు కావాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను తీసుకు రావాలని సూచించారు.

పైపులైన్ పనులను పరిశీలిస్తున్న ఎంపిపి శ్రీదేవి రవికుమార్

తాగునీటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి-కలకడ

తాగునీటి సమస్యను ఎంపిపి శ్రీదేవి రవికుమార్ ఆధ్వర్యంలో పరిష్కరించారు. మండలంలోని బాటవారిపల్లెలో తాగునీటి సమస్య తలెత్తడంతో శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి, అధికారులకు కలిసిన వెంటనే స్పందించారు. శనివారం గ్రామానికి వెళ్లి తాగునీటి సమస్య ఉన్న ప్రాంతంలో గేట్ వాల్వ్, నూతన పైపులైన్లు ఏర్పాటు చేసి నీటి సమస్య లేకుండా సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సి.హెచ్.నారాయణ, పంచాయతీ కార్యదర్శులు నందిని, ఇంజినీరింగ్ అసిస్టెంట్ చరిష్మాంజలి పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-చిన్నమండెం

మండల కేంద్రంలో పలు కూడళ్లలో మాదక ద్రవ్యాల వినియోగం పై ఆరోగ్యానికి కలిగే నష్టాలను వివరిస్తూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. మాదక ద్రవ్యాలు కలిగి ఉంటే విధించే శిక్షల గురించి, ఎస్ఇబి టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేసి ప్రజలకు అర్థమయ్యే విధంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్‌బాబు మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకోవడం, విక్రయించడం చట్టరీత్యా నేరమని, వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు.

పరిమితికి మించి ఇసుక తరలిస్తే చర్యలు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-ములకలచెరువు

పరిమితి మించి ఎవరైన ఇసుక తరలిస్తే వాహనాలు సీజ్ చేసి చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం ప్రజాశక్తి దినపత్రికలో 'ఇసుకాసురులు' అనే శీర్షికతో ప్రచురితమైన వార్తకు తహశీల్దార్ స్పందించారు. పెద్దపాళ్యం సమీపంలోని పెద్దేరును పరిశీలించారు. ఎక్కువ లోతుగా ఇసుక తోడేస్తున్నారని పేర్కొన్నారు. జెసిబిలతో ఇసుకతోడే నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దీనిపై ప్రత్యేక నిఘా ఉంటుందని తహశీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో విఆర్‌ఒ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

ములకలచెరువు : మండల కేంద్రం ములకలచెరువులో నివాసముండే కందుకూర్ తోట శ్రీధర్ తన తల్లిదండ్రులు తోట దామోదరం, తోట లక్ష్మీదేవమ్మ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎ1 పరీక్షలలో ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులకు రూ.3వేలు, వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన వారికి రూ.8వేలు, బహుమతులను ప్రధానం చేశారు. ఆటల పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ.9వేలు విలువ చేసే బహుతులు ప్రదానం చేశారు.

56 చెరువుల్లో పూడికతీత పనులు : పీడీ

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండల పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న పనులను జిల్లా ఉపాధి హామీ పథకం పీడీ ఎంసి.మద్దిలేటి, ఎపిడి మధుబాబు, ఎంపిడిఒ లీలా మాధవితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కలెక్టర్ అనుమతితో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లా వ్యాప్తంగా 56 చెరువుల్లో పూడిక తీత పనులను చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా మండలంలో రెండు చెరువుల్లో అమృత సరోవర్ పనులను చేస్తున్నట్లు తెలిపారు. శనివారం రెడ్డివారిపల్లె పంచాయతీలోని చామిమిడి చెరువులో జరుగుతున్న అమృత సరోవర్ పనులను పరిశీలించినట్లు చెప్పారు. జగనన్న పక్కా గృహ నిర్మాణాలకు సంబంధించి ఉపాధి బిల్లులలో ఉపాధిహామీ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని, వీలైనంత త్వరగా పెండింగ్ బిల్లులను ప్రభుత్వానికి పంపించాలని సూచించారు. ఉపాధిహామీ సిబ్బంది పనితీరు మెరుగు పరుచుకోవాలని సూచించారు. అధికారులు నిర్దేశించిన లక్ష్యాల మేరకు సిబ్బంది పని చేయాలన్నారు. కొంతమంది ఉపాధి సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని, పనితీరు మార్చుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా చెరువులకు నీళ్ల తీసుక వచ్చేందుకు గుర్తించిన కాలువల్లో పూడికతీత పనులను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు కూలీల సంఖ్యను పనులకు అనుగుణంగా పెంచుకుంటూ వారికి ఉపాధి హామీ ద్వారా పనులను కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డమ్మ, నరేంద్ర రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మారెప్ప, ఉపాధి హామీ టిఎలు దివ్యభారతి, పద్మావతి, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

చెరువులో పూడికతీత పనులను పరిశీలిస్తున్న పీడీ ఎంసి.మద్దిలేటి

పేదలకు చేయూతనిచ్చే ప్రభుత్వం : 'మేడా'

ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డికి స్వాగతం పలుకుతున్న నాయకులు

ప్రజాశక్తి-నందలూరు

పేదప్రజలకు చేయూతనిచ్చే విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. శనివారం నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీలో గడపగడపకు కార్యక్రమాన్ని సర్పంచ్ జంబు సూర్యనారాయణ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి లబ్ధిదారులకు ప్రభుత్వ అందిస్తున్న పథకాలు అందుతున్న తీరును స్థానికులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించి తక్షణమే పరిష్కరించే చర్యలు చేపట్టాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి, మౌలిక వసతుల గురించి, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి మేడా విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసి గడికోట ఉష సుబ్బారెడ్డి, రాజంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొబ్బిళ్ళ త్రినాథ్, జిల్లా వక్ఫ్ బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, వైస్ ఎంపిపిలు తుమ్మల భావన, అనుదీప్, ఎంపిటిసి పునగాని వెంకటసుబ్బమ్మ, మండల కో-ఆప్షన్ సభ్యులు కలీం, రాష్ట్ర బిసి నాయకులు లక్ష్మీ నరసయ్య, నడివీధి సుధాకర్, తుమ్మల శ్రీధర్ గౌడ్, గుణ యాదవ్, తాహశీల్దార్ ఉదయ్ శంకర్ రాజు, ఎంపిడిఒ సౌభాగ్యమ్మ, ఇఒపిఆర్‌డి ప్రసాద్, సచివాలయ సిబ్బంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **గుర్రంకొండ :** మండలం లోని తరిగొండ గ్రామ పంచాయతీ తరిగొండ ఇందిరమ్మ కాలనీ , ఎస్‌సి కాలనీ, క్రిష్ణ రెడ్డి వీధిలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి గడప గడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల రారాజు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ప్రజల నుండి స్వీకరించిన వినతులను తక్షణం పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని సచివాలయ సిబ్బందికి, అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జడ్పిటిసి సమ్రిన్ ముక్తియార్, మండల ప్రత్యేక ఆహ్వానితులు యోగేంద్ర, అలియాస్ అప్పల తాహశీల్దార్, ఎంపిడిఒ, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

11న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

స్థానిక తంబళ్లపల్లి న్యాయస్థానంలో ఫిబ్రవరి 11న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తారని మండల న్యాయసేవా సంఘం అధ్యక్షులు జెసి.అసిఫా సుల్తానా తెలిపారు. లోక్ అదాలత్‌లో సివిల్ కేసులు, రాజీకి లోబడిన క్రిమినల్ కేసులు సైతం రాజీ చేసుకోవచ్చున్నన్నారు. కక్షీదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోకదాలత్‌లో కేసలు పరిష్కారమైతే వారికి కోర్టు ఫీజు తిరిగి చెల్లించబడు తుందని తెలిపారు. అలాగే అఫిల్ చేసుకునే అవకాశం లేదని, లోక్ అదాలత్ బెంచ్ జారీ చేసిన అవార్డు తుది తీర్పని స్పష్టం చేశారు.

ఎరువుల దుకాణాల్లో తూనీకులను పరిశీలిస్తున్న ఏడిఏ దీక్షాకుమారి

ఎరువుల దుకాణాల్లో ఎడిఎ తనిఖీ

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండల కేంద్రమైన నిమ్మనపల్లిలో ఎరువుల దుకాణాల్లో వ్యవసాయ శాఖ భూసార అడిషనల్ డైరెక్టర్ దీక్షా కుమారి తనిఖీ లను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిమ్మనపల్లిలోని ఎరువు దుకాణాలను, వ్యవసాయ పంటల పిచికారి మందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు ఎరువులను ఎంఆర్‌పి ధరలకే విక్రయించాలని అన్నారు. దుకాణాల్లో తూనీక, కొలతలను పరిశీలించారు. వ్యవసాయ పంటల పిచికారి మందులను నమూనాల కోసం సేకరించారు. దుకాణాల లైసెన్సులను, రశీదులను పరిశీలించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ భూసార ఎఒ, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి పాలనలో రాష్ట్రం దివాలా: 'బత్యాల'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

వైసిపి పాలనలో రాష్ట్రం దివాలా తీసిందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బత్యాల చెంగల్ రాయుడు పేర్కొన్నారు. శనివారం పట్టణ పరిధిలోని ఈడిగపాలెం, బోయపాలెం ప్రాంతాలలో ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై కర పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో టిడిపికి అధికారం కట్టబెట్టి వైసిపి దుర్మార్గ పాలన నుంచి రాష్ట్రాన్ని రక్షించుకోవాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ సుధాకర్, ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు, కౌన్సిలర్ తుపాకుల అశోక్‌కుమార్, జడ శివ, మైనార్టీ నాయకులు అబూబకర్ పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లి : చిత్తూరు జిల్లాలో కుప్పం నియోజకవర్గంలో నుంచి చేపట్టిన పాదయాత్ర శనివారం 9వ రోజు పూతలపట్టు నియోజవర్గం తవనంపల్లెలో రాయచోటి టిడిపి ఇన్‌ఛార్జ్ రమేష్ కుమార్‌రెడ్డి, నారా లోకేష్ పాదయాత్రలో పాల్గొని ఆయనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని అన్నారు. వైసిపి పాలనపై ప్రజలు విసుగు చెందారని అన్నారు. పెరిగిన ధరలతో పేద మధ్య తరగతి ప్రజలు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.

'మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి'

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

లక్కిరెడ్డిపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని మార్కెట్ యార్డ్ చైర్మన్ కర్లపు విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక మార్కెట్ యార్డులో కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డు అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. అదనపు గదులు ఏర్పాటు చేసి కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. పశువులు సంత ఏర్పాటుకు ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి రెడ్డయ్య, ట్రేడర్స్ సుబ్బిరెడ్డి, ఆలీ, శ్రీనివాసులు మార్కెట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని రైతులు భూ సమస్యల పరిష్కారం కోసం ఆన్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తాహశీల్దార్ నరసింహ కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక తాహశీల్దార్ కార్యాలయంలో విఆర్‌ఒలు, ఆర్‌ఐలతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఒకే విధమైన సర్వే నెంబర్లు ఒక రైతు కంటే అనేక మంది రైతులు ఉంటే ఆ భూమి సబ్ డివిజన్ కాకుండా ఉంటే ఎఫ్‌పిఒఆర్ఎల్ కింద ఫీల్డ్ వెరిఫై పూర్తి చేయాలని తెలిపారు. ఆయా గ్రామాలలో విఆర్‌ఒలు, విఆర్ఎలు అందుబాటులో ఉండి ఒక సర్వే నెంబర్లు ఉన్న రైతులకు సంబంధించిన సమాచారం తీసుకుని, భూములు పోగొట్టుకున్న వారు కూడా సరిచేసుకోవచ్చునని అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో విఆర్ఎలు, విఆర్‌ఒలు ధనమ్మ, ముజీబ్, అంజయ్య, ఆర్‌ఐ నవీన్ పాల్గొన్నారు.

సమన్వయంతో కృషి చేస్తేనే సత్ఫలితాలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలోని గ్రామ సచివాలయ ఉద్యోగులు ఎన్‌ఆర్‌ఇజిఎస్, హౌసింగ్ అధికారులు సమన్వయతో కృషి చేసినప్పుడే జగనన్న కాలనీ ఇల్లు నిర్మాణం పనుల్లో సత్ఫలితాలు వస్తాయని డిఎల్‌డిఒ లక్ష్మీపతి తెలిపారు. శనివారం ఎంపిడిఒ కార్యాలయంలో సమీక్ష సమావేశం జరిగింది. లబ్ధిదారులను ప్రోత్సహించి గ్రామ వాలంటీర్ల సహకారంతో ఇంటి పునాది పనులు పూర్తికాగానే సంబంధిత ఎన్‌ఆర్‌ఇజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, హౌసింగ్ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు కొలతలు తీసి వారికి సకాలంలో బిల్లులు చెల్లించేలా చొరవ చూపాలన్నారు. లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపుల్లో నమ్మకం కలిగినప్పుడే పనులు పూర్తి చేస్తారన్నారు. సమావేశంలో ఎంపిడిఒ ఆనంద్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రమణ పాల్గొన్నారు.

మేళ్లచెరువులో కేన్సర్ దినోత్సవం

ప్రజాశక్తి-పీలేరు

కేన్సర్ మనిషి శరీరంలో ఏ భాగానికైనా రావచ్చని తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని మేళ్లచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కేన్సర్ నివారణా చర్యలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ క్యాన్సర్ నిర్ధారణ, చికిత్స పట్ల నిర్లక్ష్యం తగదని అన్నారు. విద్యార్థులతో కేన్సర్ పై ప్రజలకు అవగాహనా ర్యాలీ, ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ వ్యాధి రావడానికి దోహదం చేసే అంశాలపై తగిన అవగాహన లోపమే వ్యాధి విస్తృతికి ప్రధాన కారణాల్లో ఒకటని చెప్పారు. ముఖ్యంగా మనకు మేలైన జీవనశైలితో పాటు, ఆహార నియమాల్లో మెరుగైన మార్పులు కూడా అవసరమన్నారు. తినే ఆహారం, పీల్చే గాలి, తాగేనీరు, చేసే ఆలోచన, ఇవి కేన్సర్ వ్యాధి నిరోధానికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, ప్రదానోపాధ్యాయులు సురేంద్ర, ఉపాధ్యాయులు, పిహెచ్ఎన్, వెంకట సుబ్బమ్మ ఏఎన్ఎం నాగవేణి, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాస్ ఆధ్వర్యంలో రక్తదానం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ జన్మదినం సందర్భంగా భారతీయ అంబేద్కర్ సేన నాయకులు జిల్లా ఆస్పత్రిలో పండ్లుపంపిణీ, రక్తదానం చేశారు. బుద్ధుని కొండ వద్ద కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బాస్ జిల్లా కన్వీనర్ ముత్యాల మోహన్ మాట్లాడుతూ శివప్రసాద్ చిన్నప్పటి నుంచే అంబేద్కర్ సిద్ధాంతాలకు ఆకర్షితుల య్యారని అన్నారు.

మహారాజశ్రీ రాజంపేట జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. No. 815/2022 in
O.S. No. 45/2015

కొండగారి వరమ్మ భర్త తిరుపాలు సాకిన్ పోలి గ్రామం, రాజంపేట మండలం, అన్నమయ్య జిల్లా.
...పిటిషనర్/వాది

వర్సెస్

6.కొండ్రాజు పద్మ భర్త మల్లికార్జున,
7.కొండ్రాజు బాలు ఏ బాల మణికంఠ తండ్రి మల్లికార్జున,
పోలి గ్రామం, రాజంపేట మండలం, అన్నమయ్య జిల్లా.
...రెస్పాండెంట్లు/ప్రతివాదులు

పిటీషనరు, రెస్పాండెంట్ల ను దావాలో వారసులుగా చేర్చమని కోరి పిటిషన్ దాఖలు చేసి యుంటున్నది. సదరు విషయమై రెస్పాండెంట్లకు ఆక్షేపణలున్న యెడల 10-02-2023 వ తేదీ పగలు 10:30 గంటలకు పై కనిన కోర్టులో హాజరై మనవి చేసుకోవలయును. లేనంతట పరోక్షమందు తీర్మానించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
పి. వల్లభరావు
బి. మోహన్ బాబు
వాదిపరం అడ్వకేట్
రాజంపేట

మహారాజశ్రీ రాజంపేట జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No: 426/17 In
O.S.No :78/2012

కొట్టం షేక్ కరిముల్లా వగైరాలు రెప్రజెంటేడ్ జనరల్ పవర్ అటార్నీ హోల్డర్ షేక్ మహబూబ్ బాషా సాకిన్ శెట్టిగుంట గ్రామం, రైల్వే కోడూరు మండలం, అన్నమయ్య జిల్లా.
...పిటీషనర్లు

వర్సెస్

షేక్ దిల్షాద్ తండ్రి కొట్టం షేక్ అమీర్ భాషా భర్త నజీర్ బాషా సాకిన్ కుమ్మరపల్లి H/o, ఊటుకూరు, రాజంపేట మండలం, అన్నమయ్య జిల్లా.
...రెస్పాండెంట్లు

పిటీషనర్లు, రెస్పాండెంటు పైన డిక్రీ రద్దు పరచమని కోరి పిటిషన్ దాఖలు చేసియుంటున్నారు. సదరు విషయమై రెస్పాండెంట్ కు ఆక్షేపణలున్న ఎడల 16-02-2023 వ తేదీ పగలు 10:30 గంటలకు పై కనిన కోర్టులో హాజరై మనవి చేసుకోవలయును. లేనంతట పరోక్షమందు తీర్మానించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
పి. వల్లభరావు
బి. మోహన్ బాబు
పిటీషనర్ల పరం అడ్వకేట్
రాజంపేట

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు రాజంపేట

O.S. No: 112/2022

కాయల నాగరత్నమ్మ భర్త లేట్ కాయల చంద్ర శేఖరం, డోర్ నెంబర్ 6/387- D, బి ఎస్ హాల్ రోడ్,
రాజంపేట టౌన్ & పోస్ట్, మండలం, అన్నమయ్య జిల్లా .
...వాది

వర్సెస్

D1 చేజర్ల నరేష్ తండ్రి చేజర్ల రామకృష్ణ రాజు, ప్లాట్ నెంబర్ 205, గ్రీన్ పార్క్ అపార్ట్ మెంట్, యమహా షో రూమ్ ఎదురుగా, రాజంపేట పోస్ట్ & మండలం, అన్నమయ్య జిల్లా.
...డిఫెండెంట్

వాది మీపై పై కోర్టులో దాఖలు చేసిన దావా 28.02.2023 వాయిదా ఉన్నది.మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల 28.02.2023 తేదీన ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకోవలెను. లేనంతట మీ పరోక్షములో శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
యస్.రవీంద్ర
వాదిపరం అడ్వకేట్,
రాజంపేట

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు రాజంపేట

O.S. No.: 137/2017

కోటపాటి మధుసూదన్ తండ్రి లేట్ ఎల్లయ్య, డోర్ నెంబర్ 9/246, కాపు వీది, మన్నూర్ పోస్ట్, రాజంపేట మండలం, అన్నమయ్య జిల్లా.
...వాది

వర్సెస్ఞ

D1 కోటపాటి జయరామయ్య డైడ్ హిస్ LRs
D5 సురం అమరావతి భర్త సురం హరిప్రసాద్ డోర్ నెంబర్ 10/779, లింగంబలిజ వీది, కడప పోస్ట్ మండలం & జిల్లా
D6 మాదా రమ్య, భర్త రాజేష్ డోర్ నెంబర్ 15/180, నెహ్రూ నగర్, ఈస్ట్ ఈస్ట్ గూడూర్, గూడూరు నెల్లూరు జిల్లా.
...డిఫెండెంట్స్

వాది మీపై పైకోర్టులో దాఖలు చేసిన దావా 10/02/2023 న వాయిదా ఉన్నది. మీకేమైన ఆక్షేపణలు ఉన్న యెడల 10.02.2023 తేదీన ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకోగలరు. లేనంతట మీ పరోక్షములో శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
యస్.రవీంద్ర
వాదిపరం అడ్వకేట్,
రాజంపేట

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహశీల్దార్ ధనుంజయులు

పోలింగ్ స్టేషన్ పరిశీలన

ప్రజాశక్తి - బి.కొత్తకోట

త్వరలో జరుగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పట్టణంలో బాలికల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను పోలింగ్ కేంద్రంగా కేటాయించారు. శనివారం తహశీల్దార్ ధనుంజయులు అధికారులతో కలిసి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చే పట్టభద్రులు, ఉపాధ్యాయులకు మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందని అన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్ఐ బాలాజీ, ఎంపిడిఒ కార్యాలయ ఎఒ థామస్‌రాజ్, విఆర్ఒ హైదర్, అమర్, నారాయణ, పాల్గొన్నారు.

హార్థిక్ కుమార్‌కు చెక్కును అందిస్తున్న ముక్కా సాయివికాస్ రెడ్డి

బాలుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ఓబులవారిపల్లి

మండల పరిధిలోని మంగంపేట ఏపిఎండిసి పాఠశాలలో 2వ తరగతి చదువుతున్న హార్థిక్ కుమార్ రెడ్డి అనే బాలుడు నేపాల్‌లో జరిగే నేషనల్ లెవెల్ స్కేటింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. బాలుడికి ఆర్థిక చేయూత నిచ్చేందుకు వైసిపి రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ముక్కా సాయి వికాస్ రెడ్డి చేతుల మీదుగా రూ.50వేలు చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేపాల్ లో జరిగే స్కేటింగ్ పోటీల్లో ప్రతిభ చాటి జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తీసుక రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏపిఎండిసి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రేవతి, ప్రధానోపాధ్యాయురాలు అనిత, పాఠశాల సిబ్బంది బత్తిన వేణుగోపాల్ రెడ్డి, తల్లెం చంద్రమోహన్ రెడ్డి, తల్లెం విష్ణువర్ధన్ రెడ్డి, డిఆర్‌యుసిసి రైల్వే బోర్డు మెంబర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, గాజుల్ల శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ ఆరవ శ్రీధర్ పాల్గొన్నారు.

వినియోగదారులకు మరిన్ని సేవలందించాలి

కలికిరి : వినియోగదారులకు మరిన్ని సేవలు అందిం చాలని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు సిమ్రాన్, ఎస్ఐ లోకేష్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని స్టార్ సూపర్ మార్కెట్ సంస్థ విజయ వంతంగా మొదటి వార్షికోత్సవం పూర్తయిన సందర్భంగా వినియోగ దారులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ సిమ్రాన్, ఎస్ఐ లోకేష్‌రెడ్డిలతో పాటు ఎస్‌వియు పాలకమండలి మాజీ సభ్యులు వేంపల్లి అబ్దుల్ ఖాదర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు స్టార్ సూపర్ మార్కెట్ యాజమాన్యం మరింత సేవలు అందించాలని కోరారు. అనంతరం వారు లక్కీ డిప్ తీసి విజేతలకు బహుమతులు ఎయిర్ కూలర్, మిక్సీ, ఫ్లాస్క్ అందచేశారు. కార్యక్రమంలో కెజిఎన్.మస్తాన్, రెడ్డిబాషా, జబ్బార్ ఖాన్, అహమ్మద్, నిజముద్దీన్ పాల్గొన్నారు.

రీజెన్సీ నలందలో ఘనంగా రెడ్ కలర్ డే

రాజంపేట అర్బన్ : రీజెన్సీ నలంద పాఠశాలలో విద్యా సంస్థల కో-ఆర్డినేటర్ బివి.నరసయ్య ఆధ్వర్యంలో శనివారం రెడ్ కలర్ డే సంబరాలను ఘనంగానిర్వ హిం చారు. పిల్లలు ఎరుపు రంగు ఆవశ్య కతను తెలుపుతూ పద్యాలు, పాటలుతో చక్కగా వివరించారు. చిన్నారుల నృత్యాలు చూపరులను ఎంతగానో ఆకర్షించాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.మురళీ మోహన్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థీ విజయం సాధించాలి

గాలివీడు : ప్రతి విద్యార్థిని ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో విజయం సాధించాలని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఒ.నిర్మల పేర్కొన్నారు. శనివారం బాలికల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 25 మంది విద్యార్థులకు హాల్ టికెట్లను పంపిణీ చేశారు. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రాయచోటి పట్టణంలో ఎన్ఎంఎంఎస్ పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఈ పరీక్షలో విజయం సాధిస్తే ప్రతి విద్యార్థి ఇంటర్ వరకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఏడాదికి రూ.12,500లు స్కాలర్‌షిప్ అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ కుందా లక్ష్మీ ప్రసన్న, ఉపాధ్యాయులు భాస్కర్, పిఇటి మాస్టర్ కరుణాకర్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రోడ్డుప్రమాదంలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన చైతన్యకుమార్ కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఇటీవల స్వగ్రామానికి వచ్చాడు. ఈక్రమంలో శనివారం ద్విచక్రవాహనంలో బెంగళూరుకు బయలు దేరాడు. దారిలో గుర్రంకొండ వద్ద రోడ్డు పక్కన నిలిచి వున్న ట్రాక్టర్‌ను ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. తలకు బలమైన గాయాలు కావడంతో అపస్మారక స్థితికి చేరుకున్నాడు. గమనించిన స్థానికులు క్షతగాత్రుడిని 108 వాహనంలో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో బెంగళూరుకు రెఫర్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన చైతన్యకుమార్

అన్నదమ్ముల మధ్య ఘర్షణ : కేసు నమోదు

ప్రజాశక్తి-గాలివీడు

మండలంలోని గోపనపల్లి పంచాయతీ పూజారి వాళ్ళ పల్లెలో ఇంటి గోడ విషయంలో అన్నదమ్ముల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణలో అన్న బత్తిన ఇరుగుల్ రెడ్డి తన తమ్ముడు బత్తిన ఇరగంరెడ్డి పై దాడి చేయడంతో తలపై గాయాలు అయినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ జార్జి పేర్కొన్నారు.

ఐదు తులాల బంగారు నగలు చోరీ

నందలూరు : మండలంలోని టివి.రాచపల్లిలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు మోహన్ రాజు అనే వ్యక్తి ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..మోహన్‌రాజు అనే వ్యక్తి రాజంపేటలోని ఎస్ఎస్ కళ్యాణ మండపంలో మేనేజర్‌గా ఉంటూ బోయనపల్లిలో నివాసం ఉంటున్నాడు. శనివారం ఉదయం గ్రామానికి వెళ్లగా ఇంటి తాళాలు పగలగొట్టి ఉండడంతో ఇంటిలోనికి వెళ్లి చూడగా ఐదు తులాలు విలువగల ఉంగరం, చైను కనుక కనిపించక పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎఎస్ఐ నాయక్ సంఘట స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు దర్యాప్తు చేపట్టారు.